# శ్రీ కాశీ అన్నపూర్ణ విశ్వేశ్వర ఆలయంలో సప్తభజన



**వాస్తవ తెలంగాణ టేక్మాల్. మండలం. (ధనురా )** లోక కల్యాణాన్ని ఆకాంక్షిస్తూ బుధవారం నిర్వహించిన సప్తభజన కార్యక్రమం భక్తుల వేదమంత్రోచ్ఛారణలు, భక్తికీర్తనల నడుమ అత్యంత వైభవంగా ప్రారంభమైంది. ప్రపంచశాంతి, సమస్త జీవకోటి శ్రేయస్సును కాంక్షిస్తూ ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఈ వేడుకలను కన్నుల పండువగా నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు, రుద్రాభిషేకాలు, అన్నపూర్ణాదేవికి విశేష అలంకరణలు చేశారు. భక్త బృందాలు ఆలయ ప్రాంగణంలో అహోరాత్రులు చేసే నామసంకీర్తనలు, భజనలతో క్షేత్రం భక్తిపారవశ్యంలో మునిగి తేలుతోంది. లి సాటిలేని దానం నిత్య అన్నదానం సప్తభజన మహోత్సవాన్ని పురస్కరించుకుని ఆలయ ప్రాంగణంలో నిత్య అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారు. అన్నదానం పరమో ధర్మ అనే సూక్తికి అనుగుణంగా ఆలయానికి వచ్చే భక్తులందరికీ అన్నపూర్ణాదేవి ప్రసాదంగా అన్నప్రసాద వితరణ జరుగుతోంది. భక్తులు ఎలాంటి అసౌకర్యానికి గురికాకుండా విస్తృత ఏర్పాట్లు చేసినట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు మాట్లాడుతూ "లోక కళ్యాణం, మానవాళి క్షేమమే లక్ష్యంగా ఈ సప్తభజన సంకీర్తనలను నిర్వహిస్తున్నాం. అన్నపూర్ణమ్మ నివాసమైన ఈ క్షేత్రంలో అన్నప్రసాదం చేపడుతున్నాం. భక్తులందరూ ఈ పూజా కార్యక్రమాల్లో పాల్గొని, అన్నప్రసాదాన్ని స్వీకరించి అమ్మవారి, స్వామివారి కృపకు పాత్రులుకావాలి" అని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, వేలాది సంఖ్యలో భక్తులు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆలయ కమిటీ గ్రామ పెద్దలు కోరారు.




# స్పీకర్ గడ్డం ప్రసాద్ పై అనుచిత వాక్యాలు చేసిన మధును వెంటనే భర్తరఫ్ చేయాలి



**వాస్తవ తెలంగాణాడైలీ న్యూస్ కంటోన్మెంట్ /** .లింగంపల్లి ముత్యాలుఅల్వాల్, తెలంగాణ శాసన సభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ పై ఎమ్మెల్సీ తాత మధుసూదనరావు చేసినటువంటి ఆ ఉచిత వాక్యాలను కండిస్థిన్నటు తెలంగా మాదిగ హక్కుల దండోరా మేడ్చల్ జిల్లా అధ్యక్షులు లింగంపల్లి ముత్యాలు తెలిపారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగం కల్పించిన సర్వోత్తమైన స్పీకర్ పధివి లో ఉన్న వ్యక్తిని అవమానించడాం అంటే భారత రాజ్యాంగం ని అవమానిండం అని ఆయానా పేర్కొన్నారు,అలాంటి రాజ్యాంగబాధమైన అత్యున్నత పదవిలో ఉన్న స్పీకరును మరియు ఆతని కుటుంభం సభ్యులను అవమానించేలా మాట్లాడడం సభ మర్యాదలకు విరుద్ధము అని అన్నారు.దళిత నాయమత్వం ఎదుగుదలను ఓర్వని బి.ఆర్.ఎస్. ధోరలను గత పదమూడు సంవత్సారాలుగా తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారు అని ఆయన అన్నారు ఎమ్మెల్సీ తాత మధు పై ఎస్.సి, ఎస్.టిఅట్రాసిటీ కేసు నమోదు చేసి పదవి నుండి బర్త్ రూఫ్ చేయాలి అని తెలంగాణ మాదిగ హక్కుల దండోరా తరపున ఆయన కోరారు మొన్నటి చర్య బీఆర్.ఎస్.పార్టీ దళిత వ్యతిరేక పార్టీ అని మొన్నటి సంఘటనతో స్పష్టంగా కనిపిస్తోంది ఉదాహరణకు బి.ఆర్.ఎస్.పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఆనాటి డెప్యూటీ సి.ఎమ్. తాటికొండ రాజయ్యను చూసి ఓర్వలేక పదవి నుండి తప్పించి,ఆనాటి ఎస్.సి, ఎస్.టి, సంగీకా సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ ను పక్కన కూర్చోనివ్వలేదు అంటే బి.ఆర్.ఎస్ పార్టీ కేవలము దొరల పార్టీ అని స్పష్టంగా అర్థం అవుతుంది కాబట్టి ఎస్.ఎస్.టి.బి.సి,ప్రజలు బి.ఆర్.ఎస్.పార్టీని నమ్మొద్దు అని యావత్ తెలంగాణ ప్రజలను కోరారు

# ఎఫ్ఎల్ఎన్ అమలులో వేగం పెంచాలి

## ఎస్సీఈఆర్టీ అంచనాల్లో మెదక్ ప్రథమస్థానంలో ఉండాలి జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్.





**వాస్తవ తెలంగాణ న్యూస్, మెదక్,టౌన్ :-** జిల్లాలో ఫౌండేషనల్ లిటరసీ అండ్ న్యూమరసీ (ఎఫ్ఎల్ఎన్) కార్యక్రమాల అమలును మరింత బలోపేతం చేయాలని కలెక్టర్ ప్రతిమా సింగ్ అధికారులను ఆదేశించారు. 2026--27 విద్యా సంవత్సరంలో విద్యా రంగంలో మెదక్ జిల్లాను ఆదర్శంగా నిలపాలని సూచించారు. జిల్లాలో ఎఫ్ఎల్ఎన్ కార్యక్రమాల పురోగతిపై బుధవారం సమీక్ష నిర్వహించారు. జిల్లా విద్యాశాఖ అధికారులు, మండల విద్యాధికారులు, సెంట్రల్ స్క్వేర్ ఫౌండేషన్ (సీఎస్ఎఫ్) ప్రతినిధులతో విద్యార్థుల అభ్యాస స్థాయిలు, ప్రధాన అభ్యాస లోపాలు, భవిష్యత్ కార్యాచరణపై చర్చించారు.విద్యార్థుల్లో చదవడం, రాయడం, గణితంలో ప్రాథమిక నైపుణ్యాలను పెంపొందించేందుకు నాణ్యమైన బోధన అందించాలని కలెక్టర్ సూచించారు. నిరంతర మూల్యాంకనాలు నిర్వహిస్తూ విద్యార్థుల అభ్యాస స్థాయిని ఎప్పటికప్పుడు అంచనా వేయాలన్నారు. అభ్యాస లోపాలున్న విద్యార్థులకు రిమీడియల్ టీచింగ్ అందించాలని ఆదేశించారు.మెంటర్లు పాఠశాలలను క్రమం తప్పకుండా సందర్శించి ఎఫ్ఎల్ఎన్ కార్యక్రమాల అమలును పరిశీలించాలని సూచించారు. ఎఫ్ఎల్ఎన్ కాంపిటెంట్ స్కూల్స్ కార్యక్రమాన్ని సమర్థంగా అమలు చేయాలన్నారు. ప్రతి విద్యార్థి అభ్యాస పురోగతిపై ప్రత్యేక దృష్టి సారించి లక్ష్యబద్ధమైన కార్యాచరణ చేపట్టాలని స్పష్టం చేశారు.రానున్న ఎస్సీఈఆర్టీ వార్షిక ఎఫ్ఎల్ఎన్ అంచనాల్లో మెదక్ జిల్లాను రాష్ట్రంలో ప్రథమ స్థానంలో నిలపాలని కలెక్టర్ లక్ష్యాన్ని నిర్దేశించారు. ఇందుకోసం జిల్లా విద్యాశాఖ, మండల విద్యాధికారులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సీఎస్ఎఫ్ బృందం సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు.ఈసమావేశంలో జిల్లా విద్యాధికారి రాజు, ఏఎంవో సుదర్శన్ మూర్తి, సీఎంవో రాజు, ఏఎస్వో నవీన్‌కుమార్, డీఎస్వో రాజిరెడ్డి, ఏసీజీఈ కరుణాకర్, ఎఫ్ఏవో శ్రీనివాస్‌రెడ్డితో పాటు విద్యాశాఖ అధికారులు పాల్గొన్నారు.

# రాజీ మార్గమే.. రాజమార్గం!

## జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు




**వాస్తవ తెలంగాణ న్యూస్,మెదక్ టౌన్ :-** చిన్నచిన్న వివాదాలను పెద్దవి చేసుకుని కోర్టుల చుట్టూ తిరగకుండా పరస్పర అంగీకారంతో పరిష్కరించుకునేందుకు జాతీయ లోక్ అదాలత్ మంచి అవకాశమని ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు తెలిపారు. ఈ నెల 12న నిర్వహించనున్న లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రాజీ పడదగిన కేసులను త్వరితగతిన పరిష్కరించుకోవడం ద్వారా సమయం, ధనం ఆదా కావడంతో పాటు మానసిక ఒత్తిడి తగ్గుతుందన్నారు. క్రిమినల్ కంపౌండబుల్, సివిల్, ఆస్తి, కుటుంబ, వైవాహిక వివాదాలు, చెక్ బౌన్స్, బ్యాంకు రికవరీ, విద్యుత్ చౌర్యం, సైబర్ సంబంధిత రాజీ కేసులను పరిష్కరించుకోవచ్చని పేర్కొన్నారు. కక్షలకు పోకుండా రాజీ మార్గాన్ని ఎంచుకోవాలని సూచించారు. కేసుల పరిష్కారానికి పోలీసు అధికారులు, కోర్టు సిబ్బంది సహకరిస్తారని తెలిపారు.

# పర్యాటక దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలి

## రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వాణి ప్రసాద్







**వాస్తవ తెలంగాణ న్యూస్, మెదక్,టౌన్ :-** ఈ నెల 27న ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వాణి ప్రసాద్ సూచించారు. బుధవారం హైదరాబాద్ నుంచి కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఆమె మాట్లాడారు. జిల్లాల్లో పర్యాటక ప్రాంతాల అభివృద్ధికి వివిధ శాఖల సమన్వయంతో చర్యలు తీసుకోవాలని, యువతను పర్యాటక రంగం వైపు ప్రోత్సహించాలని సూచించారు. రాష్ట్రంలో గుర్తించిన 142 పర్యాటక ప్రాంతాల్లో మౌలిక వసతులు, సందర్శకులకు అవసరమైన సౌకర్యాలు కల్పించాలని తెలిపారు. ఫిల్మ్ టూరిజం, వినూత్న ప్రచార కార్యక్రమాలతో పర్యాటక ప్రాంతాలకు విస్తృత ప్రచారం కల్పించాలన్నారు. జ్ఞాన భారత్ కార్యక్రమంలో భాగంగా పురాతన మాన్యుస్క్రిప్ట్‌లను గుర్తించి డిజిటలైజేషన్ చేయాలని సూచించారు. జిల్లాలోని చారిత్రక, సాంస్కృతిక, సహజ పర్యాటక ప్రాంతాలను అభివృద్ధి చేసి ప్రముఖ పర్యాటక గమ్యస్థానంగా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ ప్రతిమా సింగ్ తెలిపారు. ఈసమావేశంలో అదనపు కలెక్టర్ నగేష్, డీఆర్డీవో శ్రీనివాసరావు, జిల్లా టూరిజం అధికారి రమేష్, డీపీఆర్ఓ రామచంద్రరాజు, తదితరులు పాల్గొన్నారు.

# కాళోజీ సేవలు చిరస్మరణీయం

## తెలంగాణ భాషకు ఆయన చేసిన సేవలు ఆదర్శనీయం జిల్లా అదనపు కలెక్టర్ నగేష్



**వాస్తవ తెలంగాణ న్యూస్, మెదక్,టౌన్ :-** తెలంగాణ యాసలో సామాజిక రచనలు చేస్తూ ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చిన ప్రజాకవి, సామాజిక ఉద్యమకారుడు కాళోజీ నారాయణరావు సేవలు చిరస్మరణీయమని జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ అన్నారు. కాళోజీ జయంతిని పురస్కరించుకుని బుధవారం మెదక్ కలెక్టరేట్‌లో నిర్వహించిన కాళోజీ నారాయణరావు చిత్రపటానికి అదనపు కలెక్టర్ నగేష్, డీఆర్వో అంబదాస్ రాజేశ్వర్, బీసీ సంక్షేమ అధికారి ఉపేందర్, ఎస్సీ సంక్షేమ అధికారి సింధుతో పాటు కలెక్టరేట్ సూపరింటెండెంట్లు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా నగేష్ మాట్లాడుతూ.. తెలంగాణ మాండలికంలో సామాజిక అంశాలపై రచనలు చేస్తూ ప్రజలను సామాజికంగా మేల్కొల్పిన గొప్ప ప్రజాకవి కాళోజీ అని కొనియాడారు. సమాజం పట్ల ఆయనకు ఉన్న బాధ్యత, ప్రజా సమస్యలపై ఆయన చేసిన రచనలు భావితరాలకు స్ఫూర్తిదాయకమన్నారు. కాళోజీ సేవలను గుర్తించిన ప్రభుత్వం ఆయనను పద్మవిభూషణ్ పురస్కారంతో గౌరవించిందని తెలిపారు.తెలంగాణ ప్రభుత్వం కాళోజీ నారాయణరావు పుట్టినరోజును తెలంగాణ భాషా దినోత్సవం గా ప్రకటించి అధికారికంగా జయంతి కార్యక్రమాలను నిర్వహిస్తోందన్నారు. తెలంగాణ భాష, యాస, సంస్కృతికి కాళోజీ అందించిన సేవలను భావితరాలకు పరిచయం చేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.ఈకార్యక్రమంలో వివిధ శాఖలకు చెందిన జిల్లా స్థాయి అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆదిలాబాద్, రాంపల్లి చెరువులో నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించినా,వినయ్ కృష్ణారెడ్డి, రాధిక గుప్తా..



**ఉప్పల్ జోనల్ వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా ఉప్పల్ జోనల్ ఘట్కేసర్ సర్కిల్ మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ వినయ్ కృష్ణారెడ్డి (ఐ ఏ ఎస్) మరియు ఉప్పల్ జోనల్ కమిషనర్ రాధిక గుప్తా (ఐ ఏ ఎస్) ఘట్కేసర్ సర్కిల్లోని ఎదులబాద్ చెరువును సందర్శించారు. ఇట్టి కార్యక్రమంలో భాగంగా గత పది సంవత్సరాల నుండి వినాయక నిమర్జనం మరియు దుర్గ మాత నిమర్జనాలు చేయటం వలన ప్రస్తుత సంవత్సరం నిమజ్జనాలు చేయుటకు ఇబ్బంది కలగకుండా ముందస్తుగానే లాంగ్ బూమ్ హిటాచి తో గత పది సంవత్సరాల నుంచి నిమజ్జనం చేసిన విగ్రహాల తీసివేత పనులను సందర్శించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో కమిషనర్ మాట్లాడుతూ రాబోయే వినాయక నిమర్జనానికి ఎలాంటి ఆటంకాలు కలగకుండా తగు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఆదేశించినారు.అలాగే నాగారం డివిజన్లోని రాంపల్లి చెరువులోని నిమజ్జనం చేసే ప్రదేశంను సందర్శించి అట్టి ప్రదేశంలో రాబోయే వినాయక నిమర్జనం కి కావలసిన ఏర్పాట్లను చేయాలని అధికారులను ఆదేశించారు. ఇట్టి కార్యక్రమంలో ఘట్కేసర్ డిప్యూటీ కమిషనర్ వాణి రెడ్డి ,ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రమేష్ బాబు , డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నరేష్ , డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాస్, అసిస్టెంట్ ఇంజనీరు రవి కిరణ్, విశేష్ నాయక్ మరియు శానిటేషన్ సిబ్బంది తదితరులు పాల్గొనడం జరిగింది.

## నిత్యశ్రీని అభినందించిన కలెక్టర్ కరాటేలో నిత్యశ్రీ సత్తా

### 16 బంగారు పతకాలు.. 4 ఛాంపియన్షిప్‌లు..



**వాస్తవ తెలంగాణ న్యూస్, మెదక్,టౌన్ :-** కరాటేలో 16 రాష్ట్ర, అంతర్జాతీయ స్థాయి బంగారు పతకాలు, నాలుగు ఛాంపియన్‌షిప్‌లు సాధించిన మెదక్ పట్టణానికి చెందిన నిత్యశ్రీని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అభినందించారు. శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. విద్యతో పాటు క్రీడల్లోనూ రాణిస్తూ జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు. కోచ్ నగేష్ మల్లూరి సారథ్యంలో శిక్షణ పొంది పతకాలు సాధించానని నిత్యశ్రీ తెలిపారు. ఇంటర్నేషనల్ బ్రూస్లీ ఐకాన్ అవార్డు సైతం అందుకున్నట్లు పేర్కొన్నారు.

## జీవన్ రెడ్డి నాగారం డివిజన్‌కు 500 వీధి దీపాలకు విరాళం..

### ప్రజల భద్రత కోసం కౌకుంట్ల జీవన్ రెడ్డి కీలక ముందడుగు



**ఉప్పల్ జోనల్ వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా ఉప్పల్ జోనల్ ఘట్కేసర్ సర్కిల్ నాగారం డివిజన్ పరిధిలో ప్రజల భద్రత, సౌకర్యాన్ని దృష్టిలో పెట్టుకుని కాంగ్రెస్ నాయకులు కౌకుంట్ల జీవన్ రెడ్డి 500 వీధి దీపాలను విరాళంగా అందించారు. ఈ సందర్భంగా ఈరోజు ఘట్‌కేసర్ డిప్యూటీ కమిషనర్ వాణి రెడ్డి ని కలిసి, 500 వీధి దీపాలను డివిజన్‌లో అవసరమైన ప్రాంతాల్లో ఏర్పాటు చేయాలని కోరుతూ లేఖను అందజేయడం జరిగింది. ఈ లేఖపై డిప్యూటీ కమిషనర్ వాణి రెడ్డి సంతకం చేశారు.వీధి దీపాలు లేని ప్రాంతాలు, ప్రస్తుతం పనిచేయని లైట్లు ఉన్న ప్రాంతాలను గుర్తించి, ప్రజలకు రాత్రి వేళల్లో మెరుగైన వెలుతురు మరియు భద్రత కల్పించేలా వీటిని ఏర్పాటు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాగారం డివిజన్ అధ్యక్షులు భూమయ్య యాదవ్ , శ్రీశైలం, బాల నరసింహ, ప్రవీణ్ రాజు, వంశీ పాల్గొన్నారు. 500 వీధి దీపాలు -- ప్రజల భద్రత కోసం కౌకుంట్ల జీవన్ రెడ్డి సామాజిక బాధ్యత గా భావించి, ప్రజా సేవా నిరతితో ముందుకొచ్చినా జీవన్ రెడ్డి నీ పలువురు అబ్ నందించారు.

## భాగ్యరథి డిగ్రీ కళాశాలలో ఘనంగా “భాగ్యరథి బిజినెస్ ఎక్స్‌పో--2026”

### విద్యార్థుల్లో పారిశ్రామిక స్ఫూర్తి నింపిన ప్రముఖ పారిశ్రామికవేత్త వీ. విద్యాసాగర్

**కుత్బుల్లాపూర్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు....** చింతల్‌లోని భాగ్యరథి డిగ్రీ కళాశాలలో విద్యార్థుల్లో సృజనాత్మకత, నూతన ఆలోచనలు, వ్యాపార దృక్పథం మరియు పారిశ్రామిక స్ఫూర్తిని పెంపొందించే లక్ష్యంతో “భాగ్యరథి బిజినెస్ ఎక్స్‌పో--2026”ను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 300 మందికి పైగా విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి ప్రముఖ పారిశ్రామికవేత్త వీ. విద్యాసాగర్ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులను ఉద్దేశించి ప్రేరణాత్మక ప్రసంగం చేశారు.ముఖ్య అతిథి వీ. విద్యాసాగర్ ప్రస్థానం కామర్స్‌లో ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణత సాధించి, యూనివర్సిటీ స్కాలర్‌షిప్ పొందిన వీ. విద్యాసాగర్, చార్టర్డ్ అకౌంటెన్సీ విద్యను అభ్యసిస్తూ 1982లో వ్యాపార రంగంలోకి అడుగుపెట్టారు. చిన్న స్థాయి నుంచి తన వ్యాపార ప్రయాణాన్ని ప్రారంభించి, అల్యూమినియం, ల్యాడర్స్, ఇంజినీరింగ్ ఉత్పత్తులు తదితర రంగాల్లో అనేక సంస్థలను అభివృద్ధి చేశారు.ప్రపంచ స్థాయి సంస్థలతో భాగస్వామ్యాలు ఏర్పరచుకుని, భారతదేశం నుంచి అంతర్జాతీయ మార్కెట్లకు ఉత్పత్తులను తీసుకెళ్లే స్థాయికి తన వ్యాపారాలను విస్తరించారు. అయితే ఆయన విజయ ప్రస్థానంలో ఎదురైన అడ్డంకులు, వాటిని అధిగమించిన తీరు విద్యార్థులకు ఎంతో స్ఫూర్తిదాయకంగా నిలిచాయి.అల్యూమినియం ప్లాంట్ ఏర్పాటుకు మూడు సంవత్సరాలకు పైగా ప్రభుత్వ అనుమతుల కోసం ప్రయత్నిస్తూ, ఎదురైన అనేక అడ్డంకులను పట్టుదలతో అధిగమించి లక్ష్యాన్ని సాధించడం ఆయన సంకల్పబలానికి నిదర్శనమని కార్యక్రమంలో పేర్కొన్నారు. “ఉద్యోగం కోరేవారిగా కాకుండా... ఉద్యోగాలు కల్పించే స్థాయికి ఎదగాలి”విద్యార్థులను ఉద్దేశించి వీ. విద్యాసాగర్ మాట్లాడుతూ, “జీవితంలో విజయం సాధించడానికి కేవలం మంచి మార్కులు లేదా మంచి ఉద్యోగం మాత్రమే సరిపోదు. కల, కష్టపడే తత్వం, పట్టుదల, కొత్తగా ఆలోచించే ధైర్యం అవసరం” అని అన్నారు.నేటి +వత్ర విద్యార్థుల్లో సాంకేతిక పరిజ్ఞానం, సృజనాత్మకత, కొత్త ఆలోచనలు అపారంగా ఉన్నాయని, వాటిని వ్యాపార అవకాశాలుగా మలుచుకోవాలని సూచించారు. విద్యార్థులు కేవలం ఉద్యోగాల కోసం ఎదురుచూడకుండా, భవిష్యత్తులో ఉద్యోగాలు కల్పించే పారిశ్రామికవేత్తలుగా ఎదగాలని ఆకాంక్షించారు.“మీ పరిస్థితులు మీ భవిష్యత్తును నిర్ణయించవు. మీ ఆలోచనలు, మీ కష్టం, మీ పట్టుదల మీ భవిష్యత్తును నిర్ణయిస్తాయి. కలలు కనండి... నేర్చుకోండి... కష్టపడండి... పడిపోయినా మళ్లీ లేవండి” అంటూ విద్యార్థుల్లో స్ఫూర్తిని నింపారు.ప్రతి స్టాల్‌కు రూ. 2,000 ప్రోత్సాహకం విద్యార్థుల ప్రతిభను ప్రోత్సహించేందుకు ముఖ్య అతిథి ప్రతి స్టాల్‌కు రూ. 2,000 చొప్పున ప్రోత్సాహక నగదు అందిస్తున్నట్లు ప్రకటించారు. ఈ ప్రకటనతో విద్యార్థుల్లో మరింత ఉత్సాహం నెలకొంది. ఎక్స్‌పోలో 12 వినూత్న విద్యార్థి స్టాల్స్ ఏర్పాటు చేసి Skill Mate, Food Adulteration, Eco Creators, Botanical Bliss, Budget Planning, Eco-Friendly Ganesh, Hair-O-Holic, Organic Fertilizers, Environmental Eco Products, Stock Market, Water Conservation & Filtering, Aura of Handlooms వంటి విభిన్న అంశాలను ప్రదర్శించారు. ఈ సందర్భంగా భాగ్యరథి డిగ్రీ కళాశాల డైరెక్టర్ నల్ల జై శంకర్ గౌడ్ మాట్లాడుతూ, విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసి, వారిని భవిష్యత్‌లో ఉద్యోగార్థులుగా కాకుండా ఉద్యోగదాతలుగా తీర్చిదిద్దడమే కళాశాల ప్రధాన లక్ష్యమని తెలిపారు. ఇలాంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థులకు పుస్తక జ్ఞానంతో పాటు ప్రాక్టికల్ నాలెడ్జ్, మార్కెటింగ్, కమ్యూనికేషన్, టీమ్ వర్క్, బిజినెస్ మేనేజ్‌మెంట్‌పై అవగాహన పెరుగుతుందని అన్నారు.



కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ నవీన్ రాజ్, బోధనా సిబ్బంది, బోధనేతర సిబ్బంది, అకాడమిక్ టీమ్ సభ్యులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. 300 మందికి పైగా విద్యార్థుల భాగస్వామ్యంతో జరిగిన ఈ బిజినెస్ ఎక్స్‌పో విద్యార్థుల్లో నూతన ఆలోచనలు, ఆవిష్కరణలు మరియు పారిశ్రామిక స్ఫూర్తిని పెంపొందించే విజయవంతమైన వేదికగా నిలిచింది.

## ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలి

### విద్యార్థులతో మానవహారం -- ప్రభుత్వానికి భాగ్యరథి డిగ్రీ కళాశాల డిమాండ్ చింతల్: టి పి డి ఎం ఏ



**వాస్తవ తెలంగాణ న్యూస్/** ఆధ్వర్యంలో కొనసాగుతున్న ఫీజు రీయింబర్స్‌మెంట్ ఉద్యమంలో భాగంగా బుధవారం భాగ్యరథి డిగ్రీ కళాశాల విద్యార్థులు, అధ్యాపకులు మరియు సిబ్బందితో కలిసి మానవహారం నిర్వహించారు. పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని విద్యార్థులు నినాదాలు చేశారు. ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్ నల్ల జై శంకర్ గౌడ్, ప్రిన్సిపాల్ నవీన్ రాజ్, టీచింగ్ మరియు నాన్-టీచింగ్ సిబ్బంది పాల్గొని విద్యార్థుల సమస్యలకు తమ మద్దతు తెలిపారు. డైరెక్టర్ నల్ల జై శంకర్ గౌడ్ మాట్లాడుతూ, ప్రభుత్వం విద్యార్థులకు రావాల్సిన స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను సకాలంలో విడుదల చేయకపోవడం వల్ల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ముఖ్యంగా పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థుల ఉన్నత విద్యకు ఫీజు రీయింబర్స్‌మెంట్ ఎంతో కీలకమని తెలిపారు.ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు సంవత్సరాల తరబడి పెండింగ్‌లో ఉండటంతో విద్యార్థుల చదువుపై తీవ్ర ప్రభావం పడుతోందని, ఫీజులు చెల్లించలేక కొంతమంది విద్యార్థులు ఆర్థిక ఒత్తిడికి గురవుతున్నారని పేర్కొన్నారు. స్కాలర్‌షిప్‌లు ఆలస్యం కావడం వల్ల విద్యార్థుల కుటుంబాలపై అదనపు ఆర్థిక భారం పడుతోందని అన్నారు.లెక్చరర్లు మరియు కాలేజీ సిబ్బందిపై కూడా ఈ పరిస్థితి ప్రభావం చూపుతోంది. ప్రభుత్వం నుంచి ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల కాకపోవడంతో కాలేజీల ఆర్థిక పరిస్థితి దెబ్బతిని, సిబ్బందికి జీతాలు, విద్యా వనరులు, నిర్వహణ ఖర్చులు వంటి అంశాల్లో ఇబ్బందులు ఏర్పడుతున్నాయని తెలిపారు.కాలేజీలకు నిధులు సకాలంలో అందకపోతే విద్యార్థులకు అందించాల్సిన నాణ్యమైన విద్య, మెరుగైన మౌలిక వసతులు, ల్యాబ్‌లు, లైబ్రరీలు, డిజిటల్ విద్యా సదుపాయాలు మరియు ఇతర విద్యా కార్యక్రమాలపై ప్రతికూల ప్రభావం పడే ప్రమాదం ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.“విద్యార్థుల భవిష్యత్తుతో ప్రభుత్వం చెలగాటం ఆడకూడదు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేసి, పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లు మరియు ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలి. విద్యార్థుల చదువు మధ్యలో ఆగిపోకుండా ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలి” అని డిమాండ్ చేశారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపించి, ప్రతి విద్యా సంవత్సరం ప్రారంభంలోనే కాలేజీలకు ప్రభుత్వం చెల్లింపులు చేసే విధంగా స్పష్టమైన విధానం రూపొందించాలని టి పి డి ఎం ఏ తరఫున ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ నల్ల జై శంకర్ గౌడ్, ప్రిన్సిపాల్ నవీన్ రాజ్, టీచింగ్ స్టాఫ్, నాన్-టీచింగ్ స్టాఫ్ మరియు పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.



# సెక్యూరిటీ కార్మికులకి రావలసిన వేతనం ఇప్పించిన

-బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి




**కుత్బుల్లాపూర్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు...** బొల్లారం ఇండస్ట్రీ ఏరియాలో సెక్యూరిటీ కాంట్రాక్టర్ టీఎం మిశ్రా అనే సెక్యూరిటీ కాంట్రాక్టర్ గత 2022లో ముగ్గురు సెక్యూరిటీ గార్డ్స్ కు రావాల్సిన 50000/- రూపాయలు సెక్యూరిటీ గాడ్స్ కు ఇవ్వాల్సి ఉండగా అవి కంపెనీ సెక్యూరిటీ కాంట్రాక్టర్ పట్ల నిర్లక్ష్యం వహిస్తూ అవి ఇవ్వకపోవడంతో గత కొన్ని రోజుల నుంచి కంపెనీ లో సెక్యూరిటీ గాడ్స్ గా పనిచేస్తున్న ముగ్గురు సెక్యూరిటీ గార్డ్స్ మానేయడం జరిగింది... ముగ్గురు సెక్యూరిటీ గాడ్స్ కు మొత్తం రావలసిన గత సంవత్సరం 2022, లో సెక్యూరిటీ గాడ్స్ ముగ్గరీ కి కలిపి మొత్తం 50వేల/- రూపాయలు రావాల్సి ఉండగా సెక్యూరిటీ గాడ్స్ కి వేత్తనం ఇవ్వకుండా సెక్యూరిటీ కార్మికుల పట్ల నిర్లక్ష్యం వహిస్తూ పంపించేవారూ సెక్యూరిటీ కార్మికులకి ఏం చేయాలో అర్థం కాక ఎవరైతే మనకు న్యాయం చేస్తారో అని తోటి సెక్యూరిటీ మిత్రులు ద్వారా తెలుసుకొని, బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి కార్యాలయం వద్దకు వెళ్లి సెక్యూరిటీ గాడ్స్ కి జరిగిన అన్యాయం గురించి వివరించారు. వెంటనే స్పందించిన కార్మిక నాయకుడు రవి హుటాహుటిన "బొల్లారం ఇండస్ట్రీ లోకి వచ్చి" కంపెనీతో మాట్లాడి ఆ ముగ్గురు డబ్బులు సెక్యూరిటీ కాంట్రాక్టర్ కు ముగ్గురు గాడ్స్ 50వేల రూపాయలు రావాల్సి ఉండగా వెంటనే మాట్లాడి, సెక్యూరిటీ కార్మికులకు రావాల్సిన వేత్తనం మొత్తం సెక్యూరిటీ కాంట్రాక్టర్ కి ఇప్పించడం జరిగింది... సెక్యూరిటీ కార్మికులు మాట్లాడుతూ మాకు న్యాయం చేసిన కార్మిక నాయకుడు రవి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు... ఈ కార్యక్రమంలో సంతోష్ గౌడ్, జగన్, సుదర్శన్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు..

# సెప్టెంబర్ 22, 23 తేదీలలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు..

పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి



**పటాన్చెరు,వాస్తవ తెలంగాణ న్యూస్:** సెప్టెంబర్ 22, 23 తేదీలలో పటాన్చెరు కేంద్రంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు నిర్వహిస్తున్నట్లు పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. బుధవారం సాయంత్రం తన క్యాంపు కార్యాలయంలో వేడుకల ఏర్పాట్లపై ఆయా మండలాల విద్యాశాఖ అధికారులు, ప్రైవేటు పాఠశాలల కరస్పాండెంట్లతో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత 25 సంవత్సరాలుగా ప్రతి సంవత్సరం ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా.. నియోజకవర్గ పరిధిలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలలో పనిచేస్తున్న ఉత్తమ ఉపాధ్యాయులను సత్కరిస్తున్నట్లు తెలిపారు. ఈ నెల 22న ప్రభుత్వ ఉపాధ్యాయులకు, 23న ప్రైవేటు పాఠశాలల ఉపాధ్యాయులకు.. పటాన్చెరు పట్టణంలోని జిఎంఆర్ కన్వెన్షన్ సెంటర్ వేదికగా.. కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల ఉపాధ్యాయులందరూ హాజరై.. కార్యక్రమాన్ని దిగ్విజయవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో ఎంఈఓ లు నాగేశ్వర రావు నాయక్, సుధాకర్, విజయ్ కుమార్, పౌలిన, భాస్కర్, రామచంద్రపురం జడ్పీ హైస్కూల్ హెడ్మాస్టర్ రాథోడ్, ప్రైవేట్ పాఠశాల ప్రతినిధులు తేజ, ప్రభాకర్ రెడ్డి, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

# నిమజ్జన ఏర్పాట్లపై ఉత్సవ కమిటీలతో ఏసిపి చర్చ




**జీడిమెట్ల వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు....** గణేష్ ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో, ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా నిర్వహించేందుకు జీడిమెట్ల పోలీసుల ఆధ్వర్యంలో ముందస్తు భద్రతా చర్యలకు శ్రీకారం చుట్టారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పోలీస్ స్టేషన్ పరిధిలోని గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, మండప నిర్వాహకులతో బుధవారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఏ సి పి ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో ఉత్సవాల నిర్వహణలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, భద్రతా ఏర్పాట్లపై నిర్వాహకులకు అవగాహన కల్పించారు.హౌగణేష్ విగ్రహ ప్రతిష్ఠాపనకు ముందు చేపట్టాల్సిన భద్రతా చర్యలు, ప్రతిష్ఠాపన అనంతరం పాటించాల్సిన నిబంధనలు, నిమజ్జన సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను పోలీసులు వివరించారు. ప్రతి గణేష్ మండపంలో తప్పనిసరిగా సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి, పరిసర ప్రాంతాలను నిరంతరం పర్యవేక్షించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.హౌమండపాల వద్ద రాత్రి సమయంలో కనీసం ముగ్గురు లేదా అంతకంటే ఎక్కువ మంది నిర్వాహకులు ఉండేలా చూసుకోవాలని పోలీసులు సూచించారు. అదేవిధంగా రాత్రివేళ అధిక శబ్దంతో సంగీతాన్ని వినిపించకుండా, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా నిబంధనలను పాటించాలని స్పష్టం చేశారు.

**ఆన్‌లైన్‌లో నిర్వాహకుల వివరాలు నమోదు**




గణేష్ మండపాల నిర్వాహకులందరూ తమ పూర్తి వివరాలను పోలీస్ స్టేషన్‌కు అందుబాటులో ఉన్న ఆన్‌లైన్ లింక్ ద్వారా నమోదు చేయాలని అధికారులు సూచించారు. ఉత్సవ కమిటీలు, మండప నిర్వాహకులతో నిరంతర సమన్వయం కోసం ప్రత్యేక వాట్సాప్ గ్రూప్‌ను ఏర్పాటు చేశారు. ఈ గ్రూప్ ద్వారా పోలీసులకు, నిర్వాహకులకు మధ్య సమాచార మార్పిడి వేగంగా జరిగేలా చర్యలు చేపట్టారు.

**నిమజ్జన ఏర్పాట్లపై చర్చ**

గణేష్ నిమజ్జన కార్యక్రమాన్ని సురక్షితంగా నిర్వహించేందుకు చేపట్టాల్సిన ఏర్పాట్లపై నిర్వాహకులతో పోలీసులు చర్చించారు. ట్రాఫిక్ నియంత్రణ, భద్రత, ఊరేగింపు మార్గాలు, నిమజ్జన సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై నిర్వాహకుల సలహాలు, సూచనలను కూడా స్వీకరించారు.హౌప్రజలు, ఉత్సవ కమిటీలు, పోలీసుల సమన్వయంతో గణేష్ ఉత్సవాలను ప్రశాంతంగా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని పోలీసులు కోరారు. అధిక శబ్దం వచ్చే సౌండ్ సిస్టమ్స్, వినియోగించ వద్దని సాధ్యమైనంత వరకు సంప్రదాయ బ్యాండ్, సాంప్రదాయ వాయిద్యాలను మాత్రమే వినియోగించాలని సూచించారు. పండగ సందర్భంగా మద్యం సేవించ కుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఎటువంటి అసాంఘిక లేదా చట్ట విరుద్ధ కార్యకలాపాలకు పాలు పడవద్దు అని ఏసిపి నిర్వాహకులకు, భక్తులకు సూచించారు.

వినాయక చవితి పండుగను శాంతియుతంగా సురక్షితంగా, సజావుగా నిర్వహించేందుకు నిర్వాహకులు, ప్రజలు పోలీస్ శాఖకు పూర్తి సహకారం అందించాలని కోరారు.సమావేశంలో జీడిమెట్ల పోలీస్ స్టేషన్ సిబ్బంది, ఎస్ హెచ్ ఓ కే కుమార్, ఎస్ ఐ ప్రేమ్ సాగర్, శ్రీనివాస్, శ్యాం బాబు, రామచంద్రయ్య, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, మండప నిర్వాహకులు పాల్గొన్నారు.

# పదవులు రాని వారు నిరాశ చెందొద్దు



**వాస్తవ తెలంగాణ న్యూస్** పదవులు వచ్చినా రాకున్నా ప్రతి కార్యకర్తను గుర్తిస్తా: జగ్గారెడ్డి త్వరలో మండలాల వారీగా సమావేశాలు.. ప్రతి కార్యకర్తతో వన్‌టువన్‌గా మాట్లాడతా

సంగారెడ్డి, వాస్తవ తెలంగాణ న్యూస్: సంగారెడ్డి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కమిటీల నియామక సమావేశం బుధవారం సంగారెడ్డి పట్టణంలోని క్లాసిక్ గార్డెన్స్‌లో నిర్వహించారు. టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి, డీసీసీ అధ్యక్షురాలు నిర్మలా జగ్గారెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో నియోజకవర్గంలోని నాలుగు మండలాల కాంగ్రెస్ పార్టీ కమిటీలను ప్రకటించారు. అదేవిధంగా ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, మహిళా, ఐఎన్‌టీయూసీ, కాంగ్రెస్ కిసాన్ సెల్‌తో పాటు ఇతర ఫ్రంటల్ ఆర్గనైజేషన్ల కమిటీలను సైతం ప్రకటించారు. ఈ సందర్భంగా జగ్గారెడ్డి మాట్లాడుతూ పార్టీలో పదవులు వచ్చిన వారు, రాని వారు అనే తేడా లేకుండా ప్రతి కార్యకర్తను గుర్తిస్తానని తెలిపారు. పదవులు రాలేదని ఎవరూ నిరాశ చెందాల్సిన అవసరం లేదని, పదవులు ఉన్నా లేకపోయినా ప్రతి ఒక్కరినీ గుర్తిస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని చెప్పారు. కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అందరూ సమన్వయంతో కలిసికట్టుగా పనిచేసి పార్టీని మరింత బలోపేతం చేయాలని జగ్గారెడ్డి పిలుపునిచ్చారు. అధికారులతో సమీక్ష సమావేశాలు సంగారెడ్డి నియోజకవర్గ అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారంపై త్వరలో వరుస సమీక్ష సమావేశాలు నిర్వహించనున్నట్లు జగ్గారెడ్డి తెలిపారు. నాలుగు మండలాలకు చెందిన గెలిచిన, ఓడిన కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు, నాయకులతో అధికారుల సమక్షంలో ప్రత్యేక సమీక్ష సమావేశాలు నిర్వహిస్తామని వెల్లడించారు. అలాగే రెండు మున్సిపాలిటీలకు సంబంధించిన ప్రజాప్రతినిధులు, అధికారులతో ప్రత్యేకంగా సమీక్ష సమావేశాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. సెప్టెంబర్ 30 నుంచి నాలుగు రోజుల పాటు వరుసగా సమావేశాలు నిర్వహించి, ప్రతి ఒక్కరితో వన్‌టువన్‌గా మాట్లాడతానని చెప్పారు. ఈ సమావేశాలకు పోలీసు శాఖతో పాటు అన్ని ప్రభుత్వ శాఖల అధికారులను ఆహ్వానించి ప్రజా సమస్యలు, నియోజకవర్గ అభివృద్ధి అంశాలపై చర్చిస్తామని జగ్గారెడ్డి తెలిపారు. కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో ముందుకు సాగుతూ ప్రజలకు మరింత చేరువ కావాలని సూచించారు.



Editor, printer, published Owned by CHINTHALA RAMAKRISHNA Gummadidala (M&V) SANGAREDDY DIST TELANGANA State 502313 ph 8499902850/RNI NO:TELTEL/2022/81794

# దళితుల ఆత్మగౌరవాన్ని అవమానించడం బీఆర్ఎస్‌కు అలవాటుగా మారింది

## దళితులను కించపరిస్తే ప్రజాస్వామ్య పద్ధతిలో తగిన సమాధానం చెబుతాం
## స్పీకర్‌కు సంపూర్ణ మద్దతు ప్రకటించిన దళిత సంఘాల నాయకులు



**గుమ్మడిదల,వాస్తవ తెలంగాణ న్యూస్ సెప్టెంబర్ 9, :** దళితుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసేలా వ్యవహరించడం బీఆర్ఎస్ నాయకులకు అలవాటుగా మారిందని జిల్లా దళిత సంఘం నాయకుడు తుడుం శ్రీనివాస్ తీవ్రంగా ఆరోపించారు. అధికారంలో ఉన్నప్పుడు, ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కూడా దళితుల గౌరవం విషయంలో బీఆర్ఎస్ నాయకుల వైఖరిలో మార్పు కనిపించడం లేదని ఆయన విమర్శించారు.గుమ్మడిదలలో తుడుం శ్రీనివాస్ మాట్లాడుతూ.. "దళితులను అవమానించడం, వారి ఆత్మగౌరవాన్ని కించపరచడం బీఆర్ఎస్ నాయకులకు కొత్తేమీ కాదు. దళితుల గౌరవాన్ని తక్కువ చేసి మాట్లాడితే ఇకపై చూస్తూ ఊరుకునే పరిస్థితి లేదు. దళిత సమాజాన్ని అవమానించే ప్రతి వ్యాఖ్యకు, ప్రతి చర్యకు ప్రజాస్వామ్య పద్ధతిలో గట్టిగా సమాధానం చెబుతాం" అని హెచ్చరించారు.దళితుల హక్కులను రాజకీయ ప్రయోజనాల కోసం ఉపయోగించుకోవడం, దళితుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసేలా వ్యవహరించడం మానుకోవాలని బీఆర్ఎస్ నాయకులకు ఆయన హితవు పలికారు. దళితుల గౌరవం విషయంలో రాజీపడే ప్రసక్తే లేదని, అవసరమైతే పెద్ద ఎత్తున ప్రజాస్వామ్య ఉద్యమాన్ని చేపడతామని స్పష్టం చేశారు. అలాగే స్పీకర్‌కు దళిత సంఘాల తరఫున సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్లు తెలిపారు. దళితుల గౌరవం, హక్కుల పరిరక్షణ కోసం దళిత సంఘాలు, ప్రజా ప్రతినిధులు, ప్రజాస్వామ్యవాదులు ఐక్యంగా నిలవాలని పిలుపునిచ్చారు."దళితుల ఆత్మగౌరవాన్ని కించపరిచే ఏ శక్తినీ ఉపేక్షించం. బీఆర్ఎస్ నాయకులు తమ వైఖరిని మార్చుకోవాలి. దళిత సమాజానికి న్యాయం జరిగే వరకు మా పోరాటం ఆగదు" అని తుడుం శ్రీనివాస్ స్పష్టం చేశారు.ఈ కార్యక్రమం లో తెలంగాణ ఉద్యమకారుడు దర్గా బిక్షపతి, తుడుం లింగం, పల్లె రమేష్, హార్మోన్ తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యేను పరామర్శించిన దళిత నాయకుడు



**వాస్తవ తెలంగాణ సెప్టెంబర్ 9 నాగరాజు ప్రతినిధి** మెదక్ జిల్లా గజ్వేల్ నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు తూముకుంట నర్సారెడ్డి నీ పరామర్శించిన తూప్రాన్ అంబేద్కర్ సంఘం నాయకులు స్వర్గాల నర్సింహులు నిన్న గజ్వేల్ ఎమ్మెల్యే మాజీ సీఎం కేసీఆర్ ఫామ్ హౌస్ ముట్టడిలో భాగంగా గజ్వేల్ నియోజకవర్గ సమస్యలపై తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే దళిత సంఘాలు కెసిఆర్ ఫామ్ హౌస్ ముట్టడి చేసే క్రమంలో తొక్కేసేలాట క్రమంలో కాలికి దెబ్బ తగలడంతో కిమ్స్ హాస్పిటల్ చికిత్స పొందుతున్న మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి పరామర్శించడానికి కుటుంబ సమేతంగా వెళ్లారు

# రాజ్యసభ ఎంపీ ఎం అనిల్ కుమార్ జన్మదిన వేడుకలు



**కుత్బుల్లాపూర్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు....** పాత ఎమ్మెల్యే కోటర్స్ వద్ద రాజ్యసభ ఎంపీ అనిల్ కుమార్ జన్మదిన వేడుకలు ఎంతో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా టి పి సి సి ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతిరెడ్డి, గణేష్ నగర్ డివిజన్ అధ్యక్షుడు ఇరుగు రాధాకృష్ణ రాజ్యసభ ఎంపీ అనిల్ కుమార్ ని మర్యాదపూర్వకంగా కలిసి , శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు అనంతరం వారు మాట్లాడుతూ ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని భవిష్యత్తులో మరెన్నో ఉన్నత పదవులు పొందాలని అని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మలేషియాలో ఉద్యోగాలకు తెలంగాణ యువతకు బంపర్ ఛాన్స్!

## నిర్మాణ రంగంలో పలు ఉద్యోగాలకు టామ్‌కామ్ నోటిఫికేషన్
## పదో తరగతి నుంచి డిప్లొమా, ఐటీఐ వరకు అర్హత.. రూ.47 వేల వరకు వేతనం
## 20--35 ఏళ్ల అభ్యర్థులకు అవకాశం.. ఆన్‌లైన్‌లో దరఖాస్తుల నమోదు




**హైదరాబాద్, వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు...** ప్రత్యేక ప్రతినిధి: విదేశాల్లో ఉద్యోగం చేయాలనుకునే తెలంగాణ యువతకు రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలోని తెలంగాణ ఓవర్సీస్ మ్యాన్‌పవర్ కంపెనీ లిమిటెడ్ (టామ్‌కామ్) మరో అవకాశాన్ని అందుబాటులోకి తీసుకొచ్చింది. మలేషియాలోని నిర్మాణ రంగంలో వివిధ ఉద్యోగాల్లో పనిచేసేందుకు అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తూ నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ విషయాన్ని మెడ్చల్ జిల్లా ఉపాధి అధికారి ఎం. రాధిక ఒక ప్రకటనలో వెల్లడించారు.

**పలు విభాగాల్లో ఉద్యోగాలు**

మలేషియాలో నిర్మాణ రంగానికి సంబంధించి హెవీ వర్క్, పైప్ వెల్డర్, స్టీల్ వర్క్, కాంక్రీట్ పనులతో పాటు ఎక్స్కవేటర్, బ్యాక్‌హో ఆపరేటర్ ఉద్యోగాలకు అభ్యర్థులను ఎంపిక చేయనున్నట్లు అధికారులు తెలిపారు. హెవీ వర్క్ విభాగంలో కష్టతరమైన పనులు నిర్వహించే సామర్థ్యం ఉండాలి. పైప్ వెల్డర్ ఉద్యోగానికి పైపుల వెల్డింగ్‌లో నైపుణ్యం అవసరం. స్టీల్, కాంక్రీట్ పనులకు రీబార్‌ను కట్ చేయడం, బెండ్ చేయడం, ఫిక్స్ చేయడంలో అనుభవం ఉండాలి. ఎక్స్కవేటర్, బ్యాక్‌హో ఆపరేటర్లకు తవ్వకాలు, ట్రెంచింగ్, భూమి పనుల్లో అనుభవం ఉండాలని పేర్కొన్నారు.

**ఫ్రెషర్స్‌కూ అవకాశం**

ఉద్యోగానికి అనుగుణంగా పదో తరగతి, ఇంటర్, డిప్లొమా లేదా ఐటీఐ విద్యార్హత కలిగిన వారు దరఖాస్తు చేసుకోవచ్చు. అభ్యర్థుల వయస్సు 20 నుంచి 35 సంవత్సరాల మధ్య ఉండాలి. అనుభవం ఉన్న వారితో పాటు ఫ్రెషర్స్ కూడా దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించారు.

**రూ.47 వేల వరకు వేతనం**

ఎంపికైన ఫ్రెషర్స్‌కు నెలకు =వీ 1,700 వేతనం లభించనుంది. ఇది భారతీయ కరెన్సీలో సుమారు రూ.40,298కు సమానం. అనుభవం ఉన్న అభ్యర్థులకు నెలకు =వీ 1,800 నుంచి =వీ 2,000 వరకు వేతనం లభించనుంది. అంటే సుమారు రూ.42,668 నుంచి రూ.47,409 వరకు వేతనం పొందే అవకాశం ఉంది.

**అధికారిక మార్గంలోనే నమోదు**

విదేశాల్లో ఉపాధి అవకాశాలను సురక్షితమైన, చట్టబద్ధమైన మార్గాల్లో అందించడమే టామ్‌కామ్ లక్ష్యమని అధికారులు తెలిపారు. ఆసక్తి, అర్హత కలిగిన అభ్యర్థులు టామ్‌కామ్ అధికారిక వెబ్‌సైట్‌లో నమోదు చేసుకోవాలని సూచించారు. మరిన్ని వివరాల కోసం 08035524946 ఫోన్ నంబర్‌ను సంప్రదించాలని మెడ్చల్ జిల్లా ఉపాధి అధికారి ఎం. రాధిక తెలిపారు.

# కాళోజి ఆశయాలను ఆచరించాలి

## దుండిగల్ సర్కిల్ కార్యాలయంలో ఘనంగా జయంతి వేడుకలు



**దుండిగల్, వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు..** తెలంగాణ ప్రజాకవి శ్రీ కాళోజి నారాయణరావు జయంతి వేడుకలను దుండిగల్ సర్కిల్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. డిప్యూటీ కమిషనర్ డాక్టర్ ఎస్. వెంకట మణికరన్ కాళోజి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.హౌఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ భాష, సంస్కృతి, ప్రజల హక్కుల కోసం కాళోజి జీవితాంతం కలంతో, గళంతో పోరాడిన గొప్ప ప్రజా యోధుడని కొనియాడారు. ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఏసీపీ శ్రీనివాస్, టీపీఎస్ ముఖేష్ సింగ్, ఏఎంసీ లక్ష్మయ్యతో పాటు కార్యాలయ సిబ్బంది పాల్గొని కాళోజికి ఘనంగా నివాళులర్పించారు.

# అనుమతులు రెండంతస్తులు.. నిర్మాణం మూడంతస్తులు!

## గాగిలాపూర్‌లో అక్రమ అంతస్తుపై దుండిగల్ సర్కిల్ అధికారుల కొరడా
## అనధికార నిర్మాణాలపై నిఘా ముమ్మరం.. నిబంధనలు ఉల్లంఘిస్తే కూల్చివేతలు తప్పవన్న హెచ్చరిక

**దుండిగల్, వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు...** అనుమతులు ఒకలా తీసుకుని.. నిర్మాణాలు మరోలా చేపడితే చర్యలు తప్పవని దుండిగల్ సర్కిల్ టౌన్ ప్లానింగ్ అధికారులు స్పష్టం చేశారు. నిబంధనలకు విరుద్ధంగా చేపడుతున్న నిర్మాణాలపై అధికారులు కొరడా ఝుళిపిస్తున్నారు. ఇందులో భాగంగా దుండిగల్ సర్కిల్ పరిధిలోని గాగిలాపూర్‌లో అనధికారికంగా నిర్మించిన అదనపు అంతస్తును అధికారులు బుధవారం కూల్చివేశారు. గాగిలాపూర్‌లోని చర్చి ప్రాంతంలో ప్లాట్ నంబర్ 116, సర్వే నంబర్ 192హౌ లో రెండంతస్తుల నిర్మాణానికి అనుమతి తీసుకుని, అదనంగా మూడో అంతస్తు నిర్మించినట్లు అధికారులు గుర్తించారు. దీంతో నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన అదనపు అంతస్తుపై అధికారులు కూల్చివేత చర్యలు చేపట్టారు.హౌఈ సందర్భంగా దుండిగల్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ డాక్టర్ ఎస్. వెంకట మణికరణ్ మాట్లాడుతూ.. నిబంధనలకు విరుద్ధంగా చేపట్టే ఎలాంటి నిర్మాణాన్నీ ఉపేక్షించబోమని హెచ్చరించారు. భవన నిర్మాణ అనుమతులను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు.

**నిఘా తీవ్రతరం..** దుండిగల్ సర్కిల్ పరిధిలో తక్కువ విస్తీర్ణంలో అనుమతులు లేకుండా లేదా నిబంధనలకు విరుద్ధంగా చేపడుతున్న నిర్మాణాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు డిప్యూటీ కమిషనర్ తెలిపారు. అనుమతులు తీసుకున్న దానికంటే అదనంగా నిర్మాణాలు చేపడుతున్న వాటిని గుర్తించి చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు.

**కూల్చివేతలు కొనసాగుతాయి..**
భవన నిర్మాణ అనుమతులను ఉల్లంఘిస్తూ అదనపు అంతస్తులు లేదా అనధికార నిర్మాణాలు చేపడితే వాటిని ఎప్పటికప్పుడు గుర్తించి చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు స్పష్టం చేశారు. నిబంధనల ఉల్లంఘనలకు చెక్ పెట్టేలా కూల్చివేతల ప్రక్రియ కొనసాగుతుందని డిప్యూటీ కమిషనర్ వెల్లడించారు.హౌఈ కూల్చివేత కార్యక్రమంలో అసిస్టెంట్ సిటీ ప్లానర్ శ్రీనివాస్, టీపీఎస్ ముఖేష్ సింగ్‌తో పాటు టౌన్ ప్లానింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## కాళోజీ అడుగుజాడల్లో నడవాలి: శిక్షణా సహాయ కలెక్టర్ పారస్ కుమార్

### ఘనంగా ప్రజాకవి కాళోజీ నారాయణరావు జయంతి వేడుకలు.



**ఖమ్మం, సెప్టెంబర్– 9 వాస్తవ తెలంగాణ** తెలంగాణ వైతాళికుడు, ప్రజాకవి, పద్మవిభూషణ్ కాళోజీ నారాయణరావు జయంతి (తెలంగాణ భాషా దినోత్సవం) వేడుకలు కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాళోజీ నారాయణరావు చిత్రపటానికి శిక్షణా సహాయ కలెక్టర్ పారస్ కుమార్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పారస్ కుమార్ మాట్లాడుతూ, సమాజంలోని అన్యాయాలను, అక్రమాలను తన కలం బలం ద్వారా ఎండగట్టిన మహోన్నత వ్యక్తి కాళోజీ అని కొనియాడారు. తెలంగాణ భాష, యాస, సంస్కృతి పరిరక్షణకు ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. ప్రజాచైతన్యమే ఊపిరిగా జీవించిన కాళోజీ జీవితం నేటి తరానికి ఆదర్శనీయమని, ఆయన చూపిన బాటలో, అడుగుజాడల్లో ప్రతి ఒక్కరూ నడవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ సూపరింటెండెంట్లు, కేర్ టేకర్ వెంకన్న, సిబ్బంది, ప్రభుత్వ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొని కాళోజీ నారాయణరావు సేవలను స్మరించుకుంటూ నివాళులు అర్పించారు.

# అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరు!

## అంగన్వాడీల సమస్యలపై అసెంబ్లీలో చర్చించాలి
## రూ. 18 వేల వేతనం.. పీఎఫ్ సౌకర్యం వెంటనే అమలు చేయాలి
## పెండింగ్ బిల్లులు విడుదల చేయకుంటే పోరాటం ఉధృతం: సీఐటీయూ






**బాచుపల్లి, వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు..** అంగన్వాడీ ఉద్యోగుల న్యాయమైన సమస్యలను తెలంగాణ అసెంబ్లీ సమావేశాల్లో చర్చించి తక్షణమే పరిష్కరించాలని సీఐటీయూ బాచుపల్లి మండల కమిటీ డిమాండ్ చేసింది. అంగన్వాడీ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం బుధవారం నిర్వహించిన ఛలో హైదరాబాద్ కార్యక్రమంలో సీఐటీయూ బాచుపల్లి మండల కన్వీనర్ రాథోడ్ సంతోష్‌ను బాచుపల్లి పోలీసులు అరెస్టు చేయడాన్ని సీఐటీయూ నాయకులు పి. స్వామి, పి. భాస్కర్ తీవ్రంగా ఖండించారు.హౌప్రజాస్వామ్య పద్ధతిలో తమ హక్కుల కోసం పోరాడుతున్న అంగన్వాడీ ఉద్యోగులు, నాయకులను అరెస్టు చేయడం అన్యాయమని వారు అన్నారు. అరెస్టులతో ఉద్యమాన్ని అడ్డుకోలేరని, సమస్యలు పరిష్కారమయ్యే వరకు పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. అంగన్వాడీ ఉద్యోగుల డిమాండ్లపై ప్రభుత్వం తక్షణమే స్పందించి న్యాయం చేయాలని కోరారు.

**రూ. 18 వేల వేతనం ఇవ్వాలి**
రావాల్సిన పెండింగ్ ఏరియర్స్, పీఆర్సీ ఏరియర్స్, 24 రోజుల సమ్మె వేతనాలు తదితర పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని సీఐటీయూ నాయకులు డిమాండ్ చేశారు.హౌఅంగన్వాడీ ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం నిర్లక్ష్యం చేయకుండా అసెంబ్లీ సమావేశాల్లో చర్చించి తక్షణమే పరిష్కరించాలని, లేనిపక్షంలో సమస్యల పరిష్కారం కోసం ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని సీఐటీయూ బాచుపల్లి మండల కమిటీ నాయకులు స్పష్టం చేశారు.

ప్రీ, ప్రైమరీ, పీరంశ్రీ కేంద్రాలతో కలిపి మొత్తం 4,131 కేంద్రాలను తక్షణమే రద్దు చేసి వాటిని అంగన్వాడీలకు అప్పగించేలా రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలని సీఐటీయూ డిమాండ్ చేసింది. ఐసీడీఎస్‌కు నిధులు పెంచి మరింత బలోపేతం చేయాలని కోరింది. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు రూ.18 వేల వేతనాన్ని వెంటనే అమలు చేసి పీఎఫ్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేసింది.

**ఖాళీలను భర్తీ చేయాలి** టీచర్లు, హెల్పర్లకు సంబంధించిన 15 వేల ఖాళీ పోస్టులను ఒకేసారి భర్తీ చేయాలని నాయకులు కోరారు. బీఎల్ఓ పెండింగ్ డబ్బులు, ఎస్ఐఆర్ డ్యూటీ అమౌంట్‌ను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. **పెండింగ్ బిల్లులు విడుదల చేయాలి** పెండింగ్‌లో ఉన్న రిటైర్మెంట్ బెనిఫిట్స్, మినీ టీచర్ల ఏరియర్స్, హెల్పర్ నుంచి టీచర్‌గా పదోన్నతి పొందిన వారికి

## గణేష్ మండపాల నిర్వాహకులకు పోలీసుల సూచన




**కారేపల్లి సెప్టెంబర్ 09 వాస్తవ తెలంగాణ** పోలీస్ వారి ఆధ్వర్యంలో గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా గణేష్ మండపాల నిర్వాహకులకు కారేపల్లి పోలీసుల ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. గణేష్ మండపాల ఏర్పాటు, నిర్వహణ సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, భద్రతా చర్యలపై నిర్వాహకులకు పోలీసులు వివరించారు. కారేపల్లి సి.ఐ సాగర్, ఎస్సై గోపి మాట్లాడుతూ మండపాల ఏర్పాటుకు ముందస్తు అనుమతులు తీసుకోవాలని, విద్యుత్ కనెక్షన్లు, వైరింగ్ విషయంలో జాగ్రత్తలు పాటించాలని సూచించారు. మండపాల వద్ద అగ్ని ప్రమాదాలు జరగకుండా తగిన ముందస్తు చర్యలు చేపట్టాలని, భక్తులకు ఇబ్బందులు కలగకుండా ట్రాఫిక్ నియంత్రణకు సహకరించాలని కోరారు. అలాగే ఉత్సవాల సమయంలో శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా ప్రతి ఒక్కరూ పోలీసులకు సహకరించాలని, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా నిర్వాహకులు అప్రమత్తంగా ఉండాలని పోలీసులు సూచించారు. నిబంధనలు పాటిస్తూ గణేష్ ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని తెలిపారు.

## కాలోజీ నారాయణరావు ఘనంగా జయంతి వేడుకలు



**ఆశ్రమం బాలికల పాఠశాలలో ఘనంగా నివాళులు పాల్గొన్న ఉపాధ్యాయులు, సిబ్బంది**
**ములుగు సెప్టెంబర్ 9 వాస్తవ తెలంగాణ** ప్రజాకవి, తెలంగాణ ఉద్యమ స్ఫూర్తిప్రదాత కాలోజీ నారాయణరావు జయంతి వేడుకలను వాజేడు మండలం గొల్లగూడెం ఆశ్రమ బాలికల పాఠశాలలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాలోజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ప్రధానోపాధ్యాయులు నివాళులు అర్పించారు.కాలోజీ నారాయణరావు తన రచనలు, కవితల ద్వారా ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చారని ఉపాధ్యాయులు పేర్కొన్నారు. సామాజిక అన్యాయాలను ప్రశ్నిస్తూ, ప్రజల సమస్యలను తన సాహిత్యంలో ప్రతిబింబించిన మహనీయుడిగా కాలోజీని కొనియాడారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు,పి బుచ్చిబాబు తిరుపతమ్మ, ధనలక్ష్మి సిబ్బంది పాల్గొని కాలోజీ సేవలను స్మరించుకున్నారు. కాలోజీ ఆశయాలను విద్యార్థుల్లోకి తీసుకెళ్లాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.